ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవీ
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :149 23 గురువారం, ఏప్రిల్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

PJV
ప్రజా వీక్షణం టీవీ
Subscribe



# అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లు

## ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

తెలంగాణలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. బ్రిడ్జిలు ఉన్నా అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా మారాయని కేబినెట్ దృష్టికి వచ్చింది. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఇన్‌ఫ్రా అండ్ క్యాపిటల్ వర్క్స్ కేబినెట్ సబ్ కమిటీ బుధవారంసచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

- మిగతా 2 లో..

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- కాళేశ్వరం అవినీతి విచారణలో సర్కార్ విఫలం
- అవకతవకలపై ఇన్నేళ్లయినా చర్యలు లేవు
- ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టిన హైకోర్టు తీర్పు
- విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

- మిగతా 2 లో..



## ఇడి విచారణలో జోక్యం చేసకోవడమేంటి?

- మమతా బెనర్జీ తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**



పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐప్యాక్'పై జరుగుతున్న ఈడీ విచారణలో ముఖ్యమంత్రి, ఉన్నతాధి కారులు నేరుగా కలగజేసుకోవడం సరికాదని, ఆమె చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది.

- మిగతా 2 లో..

## అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

- వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యం కూడా ముఖ్యం
- శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం కేసు విచారణ
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

2లో

## సీజ్‌ఫైర్ పొడిగిస్తూ ప్రకటన

- జెడి వాన్స్ ఇస్లామాబాద్ పర్యటన రద్దు

**వాషింగ్టన్,ఏప్రిల్22(ప్రజా వీక్షణం)**

ఇరాన్‌తో సీజ్‌ఫైర్‌ను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో జరగాల్సిన శాంతి చర్చలు రద్దు అయ్యాయి. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా తన పాక్ పర్యటన రద్దు చేసుకున్నట్లు వైట్‌హౌజ్ ధ్రువీకరించింది. ఈనెలలో రెండోసారి జేడీ వాన్స్ పాక్‌లో పర్యటించాల్సి ఉంది. ఇరానీ ప్రతినిధులతో ఓ డీల్ కుదుర్చుకునేందుకు ఆ ట్రిప్ జరగాల్సి ఉంది.



## కాళేశ్వరంపై ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

- హైకోర్టు తీర్పుపై సిఎంతో ఉత్తమ్ చర్చలు
- తదుపరి కార్యాచరణపై ఇరు నేతల సమాలోచనలు
- సిబిఐ విచారణకు తీర్పు అడ్డం కాదన్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**



కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు.

- మిగతా 2 లో..

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక
- రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి
- హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.



## రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్
- నేడు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ లోని రెన్యూవబుల్ రం గంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముం దుకొచ్చింది.



- మిగతా 2 లో..


## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

- స్పష్టమైన ప్రతిపాదనతో రావాలని ఇరాన్‌కు సూచన
- ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడించిన అధ్యక్షుడు

**వాషింగ్టన్,ఏప్రిల్22(ప్రజా వీక్షణం)**

ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు.

- మిగతా 2 లో..



## కాళేశ్వరం కథ ముగియలేదు

- సిబిఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు
- బిఆర్ఎస్ నేతల సంబరాలు ఎందుకో
- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**



కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని..

- మిగతా 2 లో..

# సమ్మెతో సమస్యలు పరిష్కారం కావు

## ● వెంటనే సమ్మె విరమించి రండి

## ● ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

**హైదారబాద్,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**



ఆర్టీసీ సమ్మెను విరమించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారానికి నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిందని.. 4 వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తామనడం పొరపాటు అని స్పష్టం చేశారు.

- మిగతా 2 లో..

ప్రజావీక్షణం దినపత్రిక

# ఇడి విచారణలో జోక్యం చేసకోవడమేంటి?

మొదటిపేజీ తరువాయి

బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభకోణానికి సంబంధించిన నమోదైన మనీలాండరింగ్ కేసుపై ఈడీ గత కొన్నాళ్లుగా దర్యాప్తు చేస్తోంది. అయితే, ముఖ్యమంత్రి మమతాబెనర్జీతోపాటు ప్రభుత్వ అధికారులు దర్యాప్తులో జోక్యం చేసుకుంటున్నా రంటూ ఈడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించే పరిస్థితి తలెత్తుతుందని రాజ్యాంగనిర్మాత అంబేడ్కర్ ఎప్పుడూ ఊహించి ఉండరని వ్యాఖ్యానించింది. ఇది రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వివాదం కాదు. ఓ ముఖ్యమంత్రి నేరుగా విచారణలో జోక్యం చేసుకోవడం సమర్థనీయం కాదు. ఈ అంశాన్ని కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదంగా తయారు చేయొద్దు. మీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని మమతాబెనర్జీని ఉద్దేశించి సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్‌జైన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తన అధికారులతో కలిసి అక్కడకు ప్రవేశించినట్లు కోర్టుకు వెల్లడించారు. 2021 నుంచి టీఎంసీ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోన్న సంగతి తెలిసిందే.

# అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.148 కోట్లు

మొదటిపేజీ తరువాయి

సరైన ప్రతిపాదనలు ఉంటే త్వరితగతిన ఆమోదించాలని మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. జూన్ 8వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గనిర్దేశం చేశారు. ప్రతి వారం పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లు, పనుల నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కథ ముగియలేదు

మొదటిపేజీ తరువాయి

లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్

మొదటిపేజీ తరువాయి

క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ఎ÷-లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించనుండగా త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ పక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గం లో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ఎ÷-లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్ వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది.

# కాళేశ్వరంపై ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం జీవో ఎంఎస్ నంబర్ -6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందని.. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ బ్యారేజీ దగ్గరికు వెళ్తే ఎవరికైనా కుంగిన తీరు కనపడుతుందన్నారు. లక్ష కోట్లతో కట్టిన బ్యారేజీ మూడేళ్లకే కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టు వాళ్ల హయంలోనే కుంగిపోయిందని అన్నారు. అందుకు కారణాలేమిటో తేల్చాల్చిన బాధ్యత.. తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్ల, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించిందని అన్నారు. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ తమ ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇంజనీర్లను, ఐఏఎస్‌లను, అప్పటి పరిపాలనా బాధ్యులను విచారించి నివేదికను వెల్లడించిందని తెలిపారు. బాధ్యులెవరు, దోషులెవరు.. ఎక్కడెక్కడ తప్పులు జరిగాయో తేలుస్తామని చెప్పారు. ఏమేం లోపాలున్నాయో.. ఎన్డీఎస్ఏతో పాటు విజిలెన్స్, పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఆగస్టులోనే తమ ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టిందని ప్రస్తావించారు. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జస్డిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని సీబీఐ విచారణకు ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన తమ ప్రభుత్వం ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ జీవోతో పాటు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. హైకోర్టు తీర్పుతో సీబీఐ విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. తీర్పు కాపీ వచ్చాక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రెండేళ్లుగా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు అందలేదని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది ఈ ప్రాజెక్టు పేరిట ప్రభుత్వం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు అప్పులు, వడ్డీలు భరిస్తుందని అన్నారు. కేవలం రెండు ఫిల్లర్లు కాదని.. మొత్తం పౌండేషన్.. మొత్తం మూడు బ్యారేజీల పునాదులు అనుమానాస్పదంగా ఉన్నాయని.. ఇప్పటికే దేశంలో పేరొందిన సంస్థల నిపుణులందరూ అభిప్రాయపడ్డారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదమని చెప్పుకొచ్చారు. దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసమన్నారు. అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందని.. దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి బుధవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు 'దూప్ ÷టింగ్' చేస్తూ.. 'నేను గిచ్చినట్లు చేస్తా, నువ్వు ఏడ్చినట్లు చేయి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ అవినీతి పాలన నుంచి విముక్తి కోసం.. మార్పు కావాలని కాంగ్రెస్‌కు ఓటేశారని తెలిపారు. కానీ రేవంత్ సర్కార్.. హామీలను మాటలకే పరిమితం చేస్తూ.. అవినీతికి పాల్పడిన వారిని ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ సర్కార్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ.. తెలంగాణ ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకుంటోందని ఆరోపించారు. అందుకనే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలకు కాంగ్రెస్ సర్కార్ వెనుకాడుతోందని విమర్శించారు. ఇది రేవంత్‌రెడ్డి పరిపాలనా వైఫల్యమని, ఇచ్చిన హామీలను విస్మరించి తెలంగాణ ప్రజలకు చేస్తున్న రాజకీయ ద్రోహమని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత, అసెంబ్లీలో, బయట ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే.. అవినీతి కేసుల్లో చట్టబద్ధమైన, పారదర్శకమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈరోజు హైకోర్టు తీర్పు నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. ఎన్నికల హామీలు ఎందుకు అమలు కాలేదు..? అని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి..? అని నిలదీశారు. దొంగలు, దొంగలు కలిసి తెలంగాణను దోచుకోవడంలో పోటీపడుతూ.. రాష్ట్రాన్నినాశనం చేయాలని అనుకుంటున్నారా..? అని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు.

# కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి

అమెరికా, ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుందనగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.అయితే, సీజ్ ÷ర్ కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లుగా ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే ఈ దాడిని నిలిపివేసి, సీజ్÷ర్ పొడిగించాం అని తెలిపారు. బ్లాకేడ్ కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధ చర్యే అని సమానమని అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా టస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా అతిగా డిమాండ్లు చేస్తుందని.. అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని అభిప్రాయపడుతున్నట్లుగా పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా ఒక హెచ్చరిక జారీ చేసింది. ఈ కాల్పుల విరమణ అనేది 'అపరిమిత కాలం' కోసం కాదని, ఇరాన్ తన బాధ్యతలను నెరవేర్చడానికి ఒక నిర్దిష్ట సమయం మాత్రమే కేటాయించామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ అంశం గురించి సదరు అధికారి 'యాక్సియోస్' పత్రికతో మాట్లాడుతూ, ఇరాన్ నిబంధనలను పాటించకపోతే ప్రస్తుతం ఉన్న కాల్పుల విరమణను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరాన్‌కు ఒక అవకాశం ఇచ్చామని, అయితే దీనిని ఆ దేశం బలహీనతగా భావించకూడదన్నారు. అణ్వాయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలకు మద్దతు లేదా ఇతర దౌత్యపరమైన అంశాలపై ఇరాన్ నుంచి ఆశించిన మార్పులు రాకపోతే తదుపరి చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతను అరికట్టడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# సమ్మెతో సమస్యలు పరిష్కారం కావు

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవన్నీ వెంటనే పరిష్కారమయ్యే అంశాలని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలు రెండు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈ రెండు అంశాల్లో పలు సాంకేతిక అంశాలు చరించాల్సి ఉందన్నారు. వీటిపై అధ్యయనం చేసేందుకే నాలుగు వారాల గడువు అడిగామని వివరించారు. ఈ రెండు అంశాలు కూడా సీఎం, డిప్యూటీ సీఎం దగ్గర చర్చిస్తామని అన్నారు. ఆర్టీసీ విలీనం ఆలస్యమైనప్పటికీ.. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయని పొన్నం ప్రభాకర్ తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికల విషయంలో నాయకుల మధ్య అంతర్యుద్ధం, నాయకత్వ అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని.. అన్ని అంశాలను పరిష్కరిస్తామని చెప్పారు. మిమ్మల్ని ఎవరూ అడ్డుకోరని.. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ నాయకులు నిరసన తెలపవచ్చని.. ప్రజలపై ఒత్తిడి తీసుకురావచ్చని అన్నారు. అయితే పేద ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగజేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ నాయకులు నిరసన తెలపవచ్చని.

# అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)

మత స్వేచ్ఛ, సామాజిక సంస్కరణల మధ్య సమతుల్యత అనేది ఆయా కేసుల వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యంపైనే ఆధారపడి ఉంటుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ విచారణ కేవలం శబరిమలకే పరిమితం కాకుండా, మసీదుల్లోకి మహిళల ప్రవేశం, పార్సీ మహిళల హక్కుల వంటి ఇతర మతపరమైన అంశాలను కూడా స్పృశిస్తోంది. ఒక మతానికి చెందిన ఆచారం లేదా నిబంధనను ప్రాతిపదికగా తీసుకుని, అదే సూత్రాన్ని అన్ని మతాల ఆచారాలకు వర్తింపజేయడం సాధ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం, మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు.. మత స్వేచ్ఛ, రాజ్యాంగ పరమైన హక్కుల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని స్పష్టం చేస్తున్నాయి. మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వం ఎంతవరకు జోక్యం చేసుకోవచ్చనే అంశంపై ముందస్తుగా ఎలాంటి ఉమ్మడి లేదా సార్వత్రిక నిబంధనలను విధించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### శీలం వెంకటేశ్వరరావు చొరవ: బాధితులకు చేరిన

# సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

## - నాయకత్వ పటిమతో నిధుల మంజూరు..

## స్వయంగా చెక్కుల పంపిణీ

**టి. నర్సాపురం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో టీడీపి రాష్ట్ర నాయకులు, జగ్గంపేట పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు మరోసారి తన దాతృత్వాన్ని, రాజకీయ చొరవను చాటుకున్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ముసునూరి గ్రామానికి చెందిన పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందేలా చేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు.

**సమస్య విన్న వెంటనే స్పందన**

ముసునూరి గ్రామానికి చెందిన బాలనాగశ్రీ రాజుపోతెపల్లి, సత్యవతి రాజుపోతేపల్లి, నత్తరాహేలు బంధంచర్ల, మడంశెట్టి శ్రీ భద్రకాళీ దేవి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా శీలం వెంకటేశ్వరరావు దృష్టికి వెళ్ళింది. బాధితుల పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఆయన, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు తక్షణ వైద్య సహాయం అవసరమని వివరించి, ఎంపీ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయించారు.

**వైభవంగా చెక్కుల పంపిణీ**

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహకారంతో మంజూరైన చెక్కులను, ఈరోజు శీలం వెంకటేశ్వరరావు మరియు మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ:"ప్రజల కష్టాలను తీర్చడమే మా ప్రథమ ప్రాధాన్యత. బాధితుల గురించి తెలియగానే ఎంపీ దృష్టికి తీసుకెళ్లాము. ప్రభుత్వం నుండి త్వరగా సాయం అందేలా కృషి చేశాం. భవిష్యత్తులో కూడా బాధితులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం."అంటూ శీలం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో వెలగపాడు టీడీపి ప్రెసిడెంట్ జోనుబోయిన భాషా తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తమ సమస్యను ఎంపీ వరకు తీసుకెళ్లి, స్వయంగా సాయం అందేలా చూసిన శీలం వెంకటేశ్వరరావుపై స్థానికులు మరియు బాధితులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



# వేటపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

**బాపట్ల : ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం) :**

కృతి ఫౌండేషన్ తరపున బుడ్డేపు శ్రీనివాసరావు తన పితృ దేవతల తృప్తి కోసం బాపట్ల జిల్లా వేటపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకట అశ్విని మాట్లాడుతూ...ఎండల తీవ్రత దృష్ట్యా తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన బుడ్డేపు శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.





## అనేపల్లి హరిబాబు మృతి పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి సంతాపం

### - కుటుంబ సభ్యులకు రూ. 10,000 ఆర్థిక సాయం..

### పార్టీ అండగా ఉంటుందని భరోసా

**పోలవరం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

పోలవరం మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అనేపల్లి హరిబాబు ఆకస్మిక మృతి పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం హరిబాబు భౌతికకాయాన్ని సందర్శించిన ఆమె, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.హరిబాబు అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను, కుమారుడిని జగదీశ్వరి పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మానవత్వాన్ని చాటుకుంటూ, తన సొంత నిధుల నుంచి మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10,000 (పది వేల రూపాయలు) తక్షణ ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే హరిబాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ హరిబాబు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, తెలుగు యువత ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొని హరిబాబుకు నివాళులర్పించారు. కొవ్వాసు జగదీశ్వరి చూపిన చొరవను, ఆమె దాతృత్వాన్ని స్థానికులు కొనియాడారు.



# ఆర్థికంగా కుదేలవుతున్న ఇరాన్

### - రోజుకు సుమారు 500

### మిలియన్ల డాలర్లు నష్టం

**వాషింగ్టన్,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**

ఇరాన్ ఆర్థికంగా కుదేలవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ఆదాయం పడిపోతున్నట్లు ఆచయన చెప్పారు. హోర్ముజ్‌ను తక్షణమే ఓపెన్ చేయాలని ఇరాన్ భావిస్తున్నదని, ఎందుకంటే వాళ్లకు నగదు కొరత ఏర్పడిందన్నారు. ప్రతి రోజూ ఆ దేశం సుమారు 500 మిలియన్ల డాలర్లు నష్టపోతున్నదని ట్రంప్ తెలిపారు. మిలిటరీకి, పోలీసులకు జీతాలు అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. హోర్ముజ్‌ను మూసిన ఇరాన్ ఆ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇబ్బందిపడుతున్నట్లు ఆయన తెలిపారు. జలసంధిని బ్లాకేడ్ చేసినట్లు తాము చెప్పడం వల్లే ఇరాన్ దాన్ని మూయాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి నాలుగు రోజుల క్రితం తన వద్దకు కొందరు వచ్చి హోర్ముజ్‌ను ఓపెన్ చేయాలని కోరారని, కానీ ఒకవేళ హోర్ముజ్‌ను తాము ఓపెన్ చేస్తే, అప్పుడు ఇరాన్‌తో డీల్ కుదుర్చుకోలేమన్నారు. ఒకవేళ ఆ దేశాన్ని మొత్తం పేల్చివేస్తే తప్ప మళ్లీ ఆ డీల్ కుదిరే అవకాశం ఉండదని ట్రంప్ అన్నారు.


# జగనన్నపై ప్రత్యేక గీతం రచయిత నవీన్‌కు

### - లక్ష రూపాయల చెక్కు అందజేసిన

### ఎంపీపీ గంజిమాల రామారావు

**కొయ్యలగూడెం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో కొయ్యలగూడెం ఎంపీపీ గంజిమాల రామారావు ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందించారు. ఈ పాటను స్థానిక రచయిత కడిమి నవీన్ రచించగా, దానికి సంబంధించిన వివరాలను ఎంపీపీ బుధవారం మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గంజిమాల రామారావు మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డిపై ఉన్న కృతజ్ఞతతో ఈ పాటను వ్రాయించినట్లు తెలిపారు. అద్భుతమైన సాహిత్యాన్ని అందించిన రచయిత కడిమి నవీన్‌ను ఆయన అభినందించారు. కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, నవీన్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.అలాగే ఈ పాటను రచించినందుకు గాను కడిమి నవీన్‌కు రూ. 1,00,000 (అక్షరాలా లక్ష రూపాయల) చెక్కును ఎంపీపీ అందజేశారు.అంతేకాకుండా ప్రతిభావంతులైన యువతకు రాజకీయాలకు అతీతంగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం వైఎస్సార్‌సీపీ మాజీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ పూలపల్లి రవి, పులపాకుల బన్నీ, జినిగి కిషోర్, ఊసల రాజేష్, నూతంగి మున్నా, పులపాకుల దుర్గారావు, పులపాకుల రాజశేఖర్ మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు పండించిన ధాన్యం ను ప్రభుత్వం కొంటుంది..

## - సర్పంచ్ శివకుమార్

**దేవరకద్ర : ఏప్రిల్, 22 (ప్రజా విక్షణం)**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బస్వాయపల్లి గ్రామ సర్పంచ్ శివకుమార్ అన్నారు. బుధవారం దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయ పల్లి గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రత్యేక పూజలు చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సరైన ధర కొనుగోలు చేసి వారికి లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తులు ఇబ్బందులు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం మద్దతు ధరను పొందగలరు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు విక్రవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## డా. దాసరి శ్యామ్ చంద్ర శేషుకు ఘన సత్కారం: అభినందించిన బీజేపీ, టీడీపీ మహిళా నేతలు

**శ్రీనివాసపురం ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నూతనంగా నియమితులైన డా. దాసరి శ్యామ్ చంద్ర శేషును బుధవారం పలువురు రాజకీయ ప్రముఖులు మర్యాదపూర్వకలగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసపురంలోని ఆయన నివాసానికి విచ్చేసిన నేతలు, శ్యామ్ చంద్ర శేషును శాలువాతో సత్కరించి అభినందనలు అందజేశారు.చింతలపూడి నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికార ప్రతినిధిగా పదోన్నతి పొందిన సందర్భంగా శ్యామ్ చంద్ర శేషుకు నియోజకవర్గవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలోనే బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రామలక్ష్మి, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీదేవిలు ఆయనను కలిసి ప్రత్యేకంగా అభినందించారు.అలాగే మాతృ సమానురాలైన రామలక్ష్మి ఆయనను నిండు మనస్సుతో ఆశీర్వదించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.పార్టీ పట్ల శ్యామ్ చంద్ర శేషు చూపిస్తున్న నిబద్ధతకు తగిన గుర్తింపు లభించిందని, ఇది నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని మహిళా నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్యామ్ చంద్ర శేషుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు..



## గోల్ షాట్ బాల్ లో అంతర్జాతీయ స్థాయికి బాపట్ల విద్యార్థి ఎంపిక

**బాపట్ల : ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం) :**

బాపట్ల మునిసిపల్ హైస్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న గోదావరి మహిమ రాజు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే అవకాశం దక్కించుకున్నాడు.ఈ నెల 24 నుంచి 28 వరకు కొలంబో,శ్రీలంకలో నిర్వహించనున్న ఏషియన్ గేమ్స్ గోల్ షాట్ బాల్ క్రీడకు భారతదేశం తరపున ఎంపికయ్యాడు.అదేవిధంగా భారత జట్టుకు వైస్ కెప్టెన్ గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రాజశ్రీ,వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు విద్యార్థి మహిమ రాజును అభినందించారు.



# బొర్రంపాలెంలో చిట్లూరి నాగేశ్వరరావు కుటుంబానికి శీలం వెంకటేశ్వరరావు పరామర్శ

బొర్రంపాలెం:ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామ వాస్తవ్యులు చిట్లూరి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వరరావు బుధవారం పరామర్శించారు.గ్రామ నాయకుల ద్వారా నాగేశ్వరరావు మరణవార్త తెలుసుకున్న శీలం వెంకటేశ్వరరావు, బుధవారం వారి స్వగృహానికి చేరుకుని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో పార్టీ మరియు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావు వెంట పార్టీ నాయకులు జోనుబోయిన భాషా, గండబోయిన శీను, బాబులు మరియు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాయపడిన పూసల రాజేష్‌ను పరామర్శించిన ఎంపీపీ గంజిమాల రామారావు

కొయ్యలగూడెం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)


ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు పూసల రాజేష్‌ను బుధవారం కొయ్యలగూడెం మండల ఎంపీపీ గంజిమాల రామారావు పరామర్శించారు.కొద్దిరోజుల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో రాజేష్ కాలికి గాయం కావడంతో ప్రస్తుతం ఆయన ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ గంజిమాల రామారావు, రాజేష్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ధైర్యం చెప్పారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు గంజిమాల యువసేన సభ్యులు మరియు ఇతర ముఖ్య అనుచరులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో పులపాకుల దుర్గారావు,జినిగి కిషోర్,నూతంగి మున్నా,కడిమి నవీన్ కుమార్,పులపాకుల బన్నీ,జొన్నకూటి కృష్ణ,రవి తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే

దేవరకద్ర : ఏప్రిల్ 22 (ప్రజా విక్షణం)

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని జినుగురాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు నేరుగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దళారులకుమోసపోకుండా ఉండాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రైతులు కూడా పండించిన వారి ధాన్యమును నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పారిజాత గిరిలో వైభవంగా రామానుజాచార్య తిరునక్షత్రోత్సవం

జంగారెడ్డిగూడెం :ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)

గోకుల తిరుమల పారిజాత గిరిపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో భగవద్రామానుజాచార్య స్వామి వారి తిరునక్షత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోకకల్యాణార్థం రామానుజులు చూపిన మార్గాన్ని స్మరిస్తూ ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో రామానుజాచార్య స్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అష్టోత్తర శతనామార్చన, తిరునక్షత్ర తనియన్ విన్నపము తదితర కార్యక్రమాలను వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో అర్చకులు రిషికేష్, కుమార్ ఆచార్యులు, రాఘవాచార్యులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో వికాస తరంగిణి కార్యకర్తలు మరియు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాసు మీడియాకు తెలియజేస్తూ.. రామానుజాచార్య జయంతిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.వికాస



తరంగిణి సభ్యులు నరసవేని, తులసి రత్నం, శ్రీరామ్ మూర్తి, సుగుణ, మహాలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు.ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ ఆలయ మర్యాదలతో కూడిన అన్నప్రసాద వితరణ (తదియరాధన) నిర్వహించారు.అంతేకాకుండా భక్తుల గోవింద నామస్మరణతో పారిజాత గిరి క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లో మెరిసిన జంగారెడ్డిగూడెం విద్యార్థిని

## - శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినికి ఏఎస్పీ సుస్మిత ఐపీఎస్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్ ప్రదానం

జంగారెడ్డిగూడెం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)

స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పాఠశాలకు, పట్టణానికి గర్వకారణంగా నిలిచింది. ఇటీవల నిర్వహించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఏడవ తరగతి చదువుతున్న గరిక ప్రసన్నలక్ష్మి అద్భుత ప్రతిభ కనబరిచి,విభాగంలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.

ఈ ఘన విజయం సాధించిన ప్రసన్నలక్ష్మిని అభినందిస్తూ, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ ఆర్. సుస్మిత ఐపీఎస్ చేతుల మీదుగా బుధవారం బహుమతిని అందజేశారు. ప్రథమ బహుమతిగా గెలుచుకున్న ల్యాప్‌టాప్‌ను విద్యార్థినికి అందజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏఎస్పీ ఆకాంక్షించారు. చదువుతో పాటు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఏఓ కె. శ్రీనివాస్, డీన్ అలీ మరియు ఉపాధ్యాయ బృందం




పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ల్యాప్‌టాప్ గెలుచుకుని పాఠశాల పేరు నిలబెట్టిన ప్రసన్నలక్ష్మిని యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాలన ప్రభుత్వము విద్యకు ప్రాధాన్యత..

## - ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర : ఏప్రిల్ 22 (ప్రజా విక్షణం)

ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము మండల పరిధిలోని జినుగురాల గ్రామంలో పాఠశాలలో సరస్వతి దేవి అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో నేను ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు, అదేవిధంగా కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ తో పాటు టై, బెల్ట్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.తదనంతరం జినుగురాల, డోకూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, పలువురికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కాగంలో తాహ సిల్దార్ దివిక, ఎండిఓ శ్రీనివాసరావు, సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు నాయకులు ఉపాధ్యాయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - డాక్టర్ ఆంజనేయులు

బొర్రంపాలెం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)



ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని బొర్రంపాలెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆంజనేయులు సూచించారు.ఎండ ప్రభావం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు బయటకు రాకూడదని తెలిపారు.దాహం వేయకపోయినా తరచుగా మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి పానీయాలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) బారిన పడకుండా ఉండవచ్చని పేర్కొన్నారు.బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపీని తప్పనిసరిగా వాడాలని కోరారు. నూనెలో వేయించిన పదార్థాలు, మసాలా ఆహారానికి దూరంగా ఉండాలని.. తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలని తెలిపారు.ఒకవేళ ఎవరైనా వడదెబ్బకు గురైతే (నీరసం, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే) వెంటనే వారిని నీడలోకి చేర్చి, తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని డాక్టర్ సూచించారు. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆయన ప్రజలను కోరారు. వేసవి ముగిసే వరకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ ఆంజనేయులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

23 గురువారం, ఏప్రిల్ 2026

5

www.prajaveekshanam.in

# తిరుపతిలో 26 నుంచి జరగనున్న, ఎఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయండి

## - ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమసుందర్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

తిరుపతిలో ఈ నెల 26 నుంచి 29 వరకూ జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. ఎఐటియుసి తాడేపల్లి గూడెం ఏరియా కార్యవర్గ సమావేశాన్ని స్థానిక సిపాయిపేటలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వీర్రాజు మాట్లాడుతూ ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను, మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అనుబంధ సంఘాలను కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ కార్మికవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తిరుపతిలో జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తారని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు పోరాటాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26 న తిరుపతిలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల సభ్యత్వాన్ని బట్టి ఎంపికైన ప్రతినిధులు మహాసభల్లో పాల్గొనాలని సూచించారు. మేడే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఏరియా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు,



భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కోశాధికారి మాదు శ్రీనివాస్, అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, గోపిరెడ్డి నాగ చంద్రరావు, కొటుం నాగేశ్వరరావు, కుమారి, తాయారు, తాడేపల్లి వెంకటేష్, మాదాసు సత్యనారాయణ, విజయకుమార్, సత్తిశెట్టి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో పేదల ఇల్లు తొలగించవద్దు

## - సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సీ హెచ్ గంగయ్య

**బాపట్ల : ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం) :**


యేళ్ళ తరబడి శాశ్వత నివాసాలు ఏర్పరచుకుని చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్న 35 కుటుంబాలను పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో నివాసాలు ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సీ. హెచ్.సింగయ్య పేర్కొన్నారు. బుధవారం బాపట్ల తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్న మత్స్యకారులు రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటీసులకు సమాధానం తెలియజేస్తూ డిప్యూటీ తహసీల్దార్ పీ.భవానికి వినతి పత్రాలు అందించి తద్వారా తమ ఇళ్ళు ఖాళీ చేయొద్దంటూ విన్నవించు కున్నారు. అనంతరం బాధితులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీ. హెచ్.సింగయ్య మాట్లాడుతూ.... .బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలో సూర్యలంకలో ఏళ్ల తరబడి సుముద్ర కడలిని నమ్ముకుని చేపల వేట చేస్తూ,మరికొందరు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను పర్యాటకం పేరుతో పేదలు ఎవరూ ఆ ప్రాంతంలో నివసించే అర్హత లేదంటూ ధనికులు,బడా వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు విలాసవంతమైన జీవితం జీవించడానికి పేదల నివాసాలు అడ్డుగా ఉన్నాయని,ధనవంతులు ఉండే ప్రాంతాలలో నిరుపేదలు ఉండడానికి వీలు లేదంటూ తక్షణమే ఇళ్ళు ఖాళీ చేయాలనీ రెవెన్యూ అధికారులు నివాసాలు ఉంటున్న వారి స్థలాలు ఖాళీ చేయాలనీ నోటీసులు ఇచ్చారన్నారు. అనేక పర్యాయాలు ఈ సమస్యపై మండల స్థాయి అధికారులకు, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు,ప్రజా ప్రతినిధులకు అర్జీల ద్వారా వారిని ప్రత్యేకించి కలిసి విన్నవించుకున్నప్పటికి వీరి సమస్య సమస్యగానే ఉందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో ఉన్నచోట నుండి అధికారులు గంగపుత్రులైన మత్స్యకారులను దౌర్జన్యంగా వెళ్ళిపోమంటే వారు ఎక్కడికి వెళ్లాలని జాలర్లు వాపోతున్నారన్నారు. వాస్తవానికి పర్యాటకానికి అవసరమైన 27 ఎకరాల భూమిని ప్రభుత్వం ఈ పాటికే సేకరించి ఆ ప్రదేశాన్ని పర్యాటక అభివృద్ధికి ఇచ్చి పనులు



ప్రారంభించారని తెలిపారు. ఆ పక్కనే ఉన్నటువంటి పేదల నివాసాలను ఖాళీ చేసి కార్పొరేట్ శక్తులకి,రాజకీయ నాయకులకు అప్పజేప్పి వారి మన్ననలు పొందాలని చూస్తున్నట్టుగా ఉంది అధికారుల వ్యవహార శైలి అన్నారు. అలా కాకపోతే ఎందుకు అవసరం లేకున్నా ఈ పేద ప్రజల నివాసాలను తక్షణమే తొలగించి ఖాళీ చేయాలంటూ హుకుం జారీ చేసి,ఒత్తిడి చేస్తున్నారో అధికారులు చెప్పాలని అన్నారు. గతంలో ఒక రాజకీయ నాయకుడికి సముద్రం ప్రక్కనే ఉన్న రెండు ఎకరాల భూమిని అప్పజెప్పిన ప్రభుత్వ అధికారులు నిరుపేదలు నివాసం ఉంటున్న రెండేసి సెంట్ల భూమిని ఎందుకు ఖాళీ చేయాలనుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. ఈ పేదల భూమిని కూడా ఖాళీ చేసి మరొక రాజకీయ నాయకుడి అవసరాలకు అప్పజెప్పడానికి ఖాళీ చేయిస్తున్నారా అన్నది తెలియాల్సి ఉందన్నారు. ఈ మత్స్యకారులు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే వారి జీవనోపాధి ఉందని అధికారులు అలోచించి వీరు ఉన్నచోటే పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాపట్ల పట్టణ నాయకులు కె. శరత్,కిరణ్,నిర్వాసితులు అమీన్ బాబు,గోపి,ప్రేమ్,స్వాతి,నాగలక్ష్మి,లక్ష్మి, మొగధారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హీట్ వేవ్ ముప్పుకు ముందస్తు చర్యలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**





జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హీట్ వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారుల కు సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ మరియు రూరల్ వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో షేడ్‌లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు, వడ దెబ్బ కేసులకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, అగ్నిమాపక, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ, మునిసిపల్, గ్రామీణ అభివృద్ధి, విద్య, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ హీట్ వేవ్ ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వేడి తీవ్రత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యం కల్పించాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, కార్మికులు జాగ్రత్తగా ఉండేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్వో విజయ లక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## - రెండో వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి భీమన్న.

**దేవరకద్ర : ఏప్రిల్ 22 (ప్రజా విక్షణం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు కూడా వినియోగించుకోవాలని రెండో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల భీమన్న, మార్కెట్ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి. అన్నారు. బుధవారం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని చౌదరపల్లి గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు రైతులకు బోనస్, వంటి పథకాలను ప్రభుత్వం అందిస్తుంది. రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందగలరు. ఈ కార్యక్రమంలో ఐకెపి మహిళా సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలంలోని నవాబుపాలెంలో ఎఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మికసంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా రుద్రా శీనివాస్, గౌరవ సలహాదారులుగా బండి సర్వేశ్వరరావు, కోయి కృష్ణమూర్తి, అధ్యక్షులుగా బండి నాగేంద్ర , ఉపాధ్యక్షులుగా మద్దుకూరి నాగేంద్ర , కార్యదర్శిగా సింగవరపు సునీల్ కుమార్ , కోశాధికారిగా యాతం నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కోసం నూతన కార్యవర్గం పట్టుదలగా కృషి చేయాలని పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ కోరారు. ముందుగా నూతన కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి

**కుక్కునూరు:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ధరించడం అత్యంత కీలకమని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయమే ప్రాణాంతకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడానికి మాత్రమే కాదు, అది వాహనదారుడి ప్రాణానికి రక్షణ కవచమని పేర్కొన్నారు. వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరుకోవడం వారి కుటుంబ సభ్యులకు కొండంత అండ. మీ నిర్లక్ష్యం మీ కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే తీవ్ర గాయాల నుంచి 80% వరకు తప్పించుకోవచ్చు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అనేది ప్రతి పౌరుడి కనీస బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రజల్లో భద్రతా స్పృహ పెంపొందించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ఈ అవగాహన కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. "మీ ప్రాణం మీ చేతిలోనే ఉంది హెల్మెట్ ధరించండి, సురక్షితంగా ప్రయాణించండి" అనే నినాదంతో పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాల పంపిణీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది విధి నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతా రెడ్డి, శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# టీడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీని వరంగల్ డీపీఆర్వో ప్రేమలత తో కలిసి యూనియన్ నాయకులు ఆవిష్కరించారు ఇటీవల వరంగల్ డీ పీ ఆర్వో గా బాధ్యతలు చేపట్టిన ప్రేమలత ను బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు, పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరుశ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ నాయకులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్ సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్లు కొమ్ము రాజు, జీ భాస్కర్ రెడ్డి, కుంటమల్ల అరవింద్, సందేల రాజు, తదితరులు పాల్గొన్నారు.






# హైకోర్టు తీర్పుతో బుద్ది తెచ్చుకోవాలి

## - కాంగ్రెస్‌కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హితవు

**హైదారబాద్,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టు తీర్పును చూసైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జీవధార కాళేశ్వరం మీద నిందలు మోపి బీఆర్ఎస్ , కేసీఆర్ ప్రతిష్ట దెబ్బ తీసేందుకు కాంగ్రెస్, బీజేపీ వాడుకున్నాయని ఆరోపించారు. ప్రాజెక్ట్‌ను రెండున్నరేళ్లు మరమ్మతులు చేపట్టకుండా అడ్డుకున్నారు. చివరకు గత్యంతరం లేక మరమ్మతులు చేపడుతున్నారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్ మీద చేసిన ఆరోపణలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుపై ఆయన హర్షణీయం వ్యక్తం చేశారు.

# మట్టి మాఫియాపై ఇరిగేషన్ మరియు పోలీస్ శాఖ 'సింహస్వప్నం'!

## - మెరుపు దాడిలో మట్టి జేసీబీ సీజ్..

## అక్రమార్కుల గుండెల్లో దడ!

## - టీ. నరసాపురం పోలీసుల దూకుడు.. పరారీలో ట్రాక్టర్లు!

**టీ. నరసాపురం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలంలో అక్రమ మట్టి దందాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడులు మట్టి మాఫియాను గడగడలాడిస్తున్నాయి. ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలిస్తున్న వారిపై పక్కా వ్యూహంతో దాడి చేసి, ఒక భారీ జేసీబీని స్వాధీనం చేసుకున్నారు.





**రంగంలోకి జయబాబు బృందం!**

మండల పరిధిలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో ఎస్.ఐ. జయబాబు తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసుల రాకను పసిగట్టిన మాఫియా ముఠా ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం సాలిగూడెం గ్రామ శివారులో ఎర్రకాలువ జలాశయం వద్ద మంగళవారం రాత్రి సమయంలో ఘటనా స్థలంలో మట్టి తవ్వుతున్న జేసీబీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, సీజ్ చేశారు. పోలీసుల దూకుడు చూసి మట్టి తరలింపు కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల డ్రైవర్లు వాహనాలతో సహా పరారయ్యారు.

**స్టేషన్‌కు జేసీబీ తరలింపు**

స్వాధీనం చేసుకున్న జేసీబీని ఎస్.ఐ. జయబాబు పర్యవేక్షణలో పోలీసులు టీ. నరసాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చట్టవిరుద్ధంగా ఎవరు తవ్వకాలు జరిపినా, ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. పరారీలో ఉన్న ట్రాక్టర్లను కూడా గుర్తించి సీజ్ చేస్తామని వారు స్పష్టం చేశారు.

"శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టినా కఠిన చర్యలు తప్పవు. అక్రమ తవ్వకాలపై మా నిఘా నిరంతరం ఉంటుంది." అంటూ జయబాబు, సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

**ప్రజల ప్రశంసలు**

మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ ఎస్.ఐ. జయబాబు తీసుకుంటున్న సత్వర చర్యలపై మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసుల నిఘా ఇలాగే కొనసాగితే అక్రమార్కులకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రొఫెసర్, బొందల వేణు మహేశ్వర రావుకి డాక్టరేట్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బొందల వేణు మహేశ్వర రావుకు తెలంగాణలోని కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినది. అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సగర్వంగా తెలిపారు.

బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కిట్స్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ, నా పర్యవేక్షణలో బొందల వేణు మహేశ్వర్ రావు ఈ అధునాతన సాంకేతిక పరిశోధనను ఈ ఐ ఈ విభాగంలో విజయవంతం గా కొనసాగించారు. "సిగ్నల్ ప్రాసెసింగ్ మెథడ్స్ ఫర్ పీపీజీ సిగ్నల్ ఎన్‌హాన్స్‌మెంట్ అండ్ అనాలిసిస్" అనే అంశంపై డాక్టరల్ థీసిస్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్ష విభాగంకు సమర్పించారని తెలిపారు. అదనపు మోషన్ సెన్సార్ల అవసరం లేకుండా వేవ్‌లెట్ ట్రాన్స్‌ఫార్మ్, అడాప్టివ్ ఫిల్టరింగ్ టెక్నిక్‌ల ను ఉపయోగించి మోషన్ ఆర్టిఫాక్ట్‌లను సమర్థవంతం గా తొలగించే ఫ్రేమ్ వర్క్‌ను అభివృద్ధి చేయడంపై పరిశోధన కేంద్రీకృతమైంది. పీపీజీ సిగ్నల్స్ నుండి రెస్పిరేటరీ రేట్, బ్లడ్ ఆక్సిజన్ సాచురేషన్‌ను ఖచ్చితంగా అంచనా వేయడానికి ఎన్సెంబుల్ ఆధారిత మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ మోడల్‌ను రూపొందించారు. దీనితో పాటు, ఊబకాయాన్ని అంచనా వేయడానికి హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఆధారిత మోడల్‌ను అభివృద్ధి చేశారు. పరిశోధన పత్రాలు ప్రముఖ అంతర్జాతీయ జర్నల్స్, కాన్ఫరెన్స్‌లలో ప్రచురితమయ్యాయి అని సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, ఎఐ-ఎంఎల్ ఆధారిత బయో మెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ రంగంలో అన్వయించ దగిన, సమాజానికి అవసరమైన వినూత్న సాంకేతిక పరిశోధనలు చేసినందుకు బొందల వేణు మహేశ్వర రావుని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, పరిపాలనా అధికారి, ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ ఎస్. నరసింహ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఈసిఐ ఈ విభాగం అధిపతి డాక్టర్ ఎం. రఘు రామ్, వీరితో పాటు డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరాచారి, కాకతీయ విశ్వవిద్యాలయం ద్వారా సాంకేతిక పరిశోధన పిహెచ్‌డి నీ పొందడం పట్ల బొందల వేణు మహేశ్వర రావును అభినందించారు.





# హామీలను నెరవేరుస్తూ..అభివృద్ది


## - ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ 22 నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవు వరకూ రూ. 1.30 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు, పుల్లలరేవులో రూ. 50 లక్షలతో వేసిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలో చేపట్టిన అన్నిపనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ 22 నెలల్లోనే రాప్తాడు మండలంలో రూ. 26 కోట్లతో రోడ్లు వేశామన్నారు. గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవు వరకూ తారు రోడ్డు నిర్మించామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

# జీనుగురాల పాఠశాలలో సరస్వతీదేవి,

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాల ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే..






**దేవరకద్ర : ఏప్రిల్ 22 (ప్రజా విక్షణం)**

మండల పరిధిలోని జీనుగురాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సరస్వతీదేవి, సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలను నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అలాగే పాఠశాల విద్యార్థులు రాసిన కథలు, కవితలతో రూపొందించిన " మల్లెమొగ్గలు " పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ తో పాటు టై, బెల్ట్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు స్కూల్ కిట్ అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే జీనుగురాల పాఠశాలకు ప్రిప్రైమరీ పాఠశాలతో పాటు 9,10 వ తరగతులు కూడా మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విగ్రహాల దాతలైన బాదం ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్, పలుస జనార్దన్ గౌడ్, గరిగంటి లక్ష్మీనారాయణ, ఉంద్యాల అనంతరెడ్డి, గాజులపేట హరికృష్ణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, సి.ఎం.ఓ. సుధాకర్ రెడ్డి, ఎం.పి.డి.ఓ. శ్రీనివాసరావు, ఎం.ఆర్.ఓ. దీపిక, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రమేష్ నాయక్, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కె.వేంకటేశ్వరాచారి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు, ఉపసర్పంచ్ నరహరి, పుస్తక సంపాదకులు డా.భీంపల్లి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా రూపొందించిన "ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ (ఏప్రిల్ 1530)" పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెరుగుతున్న వాతావరణ, భూ కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పనిలో పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్న
మదర్ ఎర్త్ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు మొక్కల నాటకం చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఏక వినియోగ ప్లాస్టిక్‌ను నివారించడం, గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, పర్యావరణ హిత కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ ర్యాలీలు, ఉదయ నడకలు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. వెంకట గిరిరాజ్ గౌడ్, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి, ఎన్‌జీసీ కన్వీనర్ ఎస్. శ్రీనివాస స్వామి, ప్లానింగ్ కో..ఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ డా. సత్య శారద








**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ " పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. భూమి మనకు ఇచ్చిన సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం మన అందరి లక్ష్యం అన్నారు. భవిష్యత్ తరాలకి మానవ మనుగడ సురక్షితంగా ఉండాలంటే.. పర్యావరణాన్ని సంరక్షించడం మన కర్తవ్యం" అని తెలిపారు. భూమిని పరిరక్షించడంలో పర్యావరణ సమతుల్యత ఎంతో కీలకమన్నారు. సరైన వనరుల వినియోగం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చన్నారు.

ప్రతి వ్యక్తి చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ వంటి చర్యల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడమైనది.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 50 మొక్కలు నాటాలని, పుట్టిన పాప నుండి మొదలుకొని సంవత్సరానికి ఒక్కటి చొప్పున మొక్కలు పెంచాలని వారు ఇప్పటి వరకు 25 మొక్కలను పెంచాలని, అవి ఇంకా సురక్షితంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలు రక్షించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, అటవీ అధికారులు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

# సంపాదకీయం

## ర్యాంకుల గోలతో విద్యార్థులపై ఒత్తిడి !

టీవీలు, పేపర్ల నిండా ర్యాంకుల గోల. మా వద్ద చదివిన వారికి ర్యాంకులే ర్యాంకులు అంటూ... ప్రకటనలు.. 1,2,3 ఇలా టీవీల్లో ఊదరగొడుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే...ర్యాంకుల గొడవలో పిల్లల్లో సృజనాత్మకతను దెబ్బతీస్తున్నారు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేసి, పేద మధ్యత తరగతి వారిని మాయలో పడేస్తున్నారు. ఇంతపెద్ద దేశంలో ఇలాంటి చదువులు సాగుతున్నందుకు సిగ్గుపడాలి. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా భ్రష్టు పడుతోంది. ప్రభుత్వ హాస్టళ్లు నానాటికి తీసికట్టుగా తయారవుతున్నాయి. విద్యార్థులకు సరైన తిండి దక్కడం లేదు. ఫుడ్ పాయిజనింగ్‌తో చస్తున్నారు. అయినా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. నానా రకాల పేర్లతో హాస్టళ్లు పెట్టి పిల్లలను ఘోష పెడుతున్నారు. ఇక ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజలు కట్టుకోలేనంత, తట్టుకోలేనంతగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. తల్లిదండ్రులు ధర్నాలు చేసినా, ఫీజలు భారం నుంచి తప్పించడం లేదు. జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులే అన్న విధంగా విద్యారంగం తయారయ్యింది. ప్రైవేట్ మాఫియాలో అసలు విద్య గంగలో కలసిపోతోంది. ర్యాకులే విజయానికి కొలమానాలుగా మారాయి. నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం దారుణం. ర్యాంకుల వేటలో పిల్లల మానసిక ఒత్తిడిని పెంచుతున్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాల ను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదుల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లే అన్న భావనలో..ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. అని వారికి అవగాహన కల్పించడం లేదు. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పడం లేదు. ఇంటర్ ఫలితాలు వచ్చాక ఇటీవల తెలంగాణలో ఒక్క రోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాలను ప్రతిబింబిస్తోంది. సుప్రీంకోర్టు సైతం ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్టయిర్యాన్ని ఇవ్వడం ముఖ్యం. మార్కులు, ర్యాంకుల కోసమే పుట్టలేదన్న విషయం పిల్లల్లో నూరిపోయాలి. ఫెయిలైతే మళ్లీ చదువుకునేందుకు అవకాశం ఉంది. అసలు చదువే ఇష్టం లేకపోతే అభిరుచి వున్న మరో రంగంలో సత్తా చాటడానికి విశాల ప్రపంచం ఉంది. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ఇప్పుడు పేరున్న వారంతా అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలిస్తే భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే. మన శ్రమతో కొత్త చరిత్రను లిఖించాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే విద్యారంగంలో సంస్కరణలు ముఖ్యం. ర్యాంకుల గోల, ఫీజలు గోల పోయేలా ప్రభుత్వరంగంలో స్కూళ్లను, కాలేజీలను బలోపేతం చేయాలి. ఒకేతరహా విద్య అందరికీ అందేలా చేయాలి. ముఖ్యమంగా ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి. లక్షల్లో ఫీజులు వసూళ్ల దందాను ఆపాలి. అలాగే ర్యాంకుల చదవులను ఆపాలి. పలు తరహాల సిలబస్‌లకు బ్రేక్ వేయాలి. ప్రధానంగా ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి, టీచర్లను నియమిస్తే..పేదలు కార్పోరేట్ స్కూళ్ల మోజులో పడరు. వాటి వెనకాల పరుగెత్తరు. ఇది గుర్తించి ఉమ్మడి ఎపిలో ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాలి.

GENERAL NEWS

23 గురువారం, ఏప్రిల్ 2026 | 8 | www.prajaveekshanam.in

ప్రజావీక్షణం
దినపత్రిక

# అక్రిడిటేయేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.....వెల్లడి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

హన్మకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, డిపూటి ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ, డీఎంఎస్సి సభ్యులు గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల జగన్, సంతోష్, నయిమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్, బొల్లా ఆమర్ పాల్గొన్నారు.



# మట్టి మాఫియాపై ఇరిగేషన్ మరియు పోలీస్ శాఖ 'సింహస్వప్నం'!

## - మెరుపు దాడిలో మట్టి జేసీబీ సీజ్.. అక్రమార్కుల గుండెల్లో దడ!

## - టీ. నరసాపురం పోలీసుల దూకుడు.. పరారీలో ట్రాక్టర్లు!

**టీ. నరసాపురం:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలంలో అక్రమ మట్టి దందాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడులు మట్టి మాఫియాను గడగడలాడిస్తున్నాయి. ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలిస్తున్న వారిపై పక్కా వ్యూహంతో దాడి చేసి, ఒక భారీ జేసీబీని స్వాధీనం చేసుకున్నారు.



**రంగంలోకి జయబాబు బృందం!**

మండల పరిధిలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో ఎస్.ఐ. జయబాబు తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసుల రాకను పసిగట్టిన మాఫియా ముఠా ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం సాలిగూడెం గ్రామ శివారులో ఎర్రకాలువ జలాశయం వద్ద మంగళవారం రాత్రి సమయంలో ఘటనా స్థలంలో మట్టి తవ్వుతున్న జేసీబీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, సీజ్ చేశారు. పోలీసుల దూకుడు చూసి మట్టి తరలింపు కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల డ్రైవర్లు వాహనాలతో సహా పరారయ్యారు.

**స్టేషన్‌కు జేసీబీ తరలింపు**

స్వాధీనం చేసుకున్న జేసీబీని ఎస్.ఐ. జయబాబు పర్యవేక్షణలో పోలీసులు టీ. నరసాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చట్టవిరుద్ధంగా ఎవరు తవ్వకాలు జరిపినా, ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. పరారీలో ఉన్న ట్రాక్టర్లను కూడా గుర్తించి సీజ్ చేస్తామని వారు స్పష్టం చేశారు.

"శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టినా కఠిన చర్యలు తప్పవు. అక్రమ తవ్వకాలపై మా నిఘా నిరంతరం ఉంటుంది." అంటూ జయబాబు, సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

**ప్రజల ప్రశంసలు**

మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ ఎస్.ఐ. జయబాబు తీసుకుంటున్న సత్వర చర్యలపై మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసుల నిఘా ఇలాగే కొనసాగితే అక్రమార్కులకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# నామినేటెడ్ పదవుల్లో సీనియర్ లకు అవకాశం ఇవ్వాలి

## - ఏఐసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడికి రాజ భద్రయ్య వినతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఏఐసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజ భద్రయ్య డిల్లీ లోని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య రాజేంద్ర పాల్ గౌతమ్ కు పూల బోకే అందించి సత్కరించారు.ఈ సందర్భంగా తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని రాజేంద్ర పాల్ గౌతమ్ కు వివరించారు.ఈ సందర్బంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించాలని రాజేంద్ర పాల్ గౌతమ్ ను కోరారు. రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుండి కష్టపడిన రాజ భద్రయ్య కు నామినేటెడ్ పదవి ఇచ్చే విషయం అదిష్టానం దృష్టిలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజ భద్రయ్య, నాయకులు సర్దార్ రాజశేఖర్,కొండల్ రెడ్డి, మంచాల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



# మంచి పాలనకు మద్దతు పలకండి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగిస్తున్న మంచి పరిపాలనకు ప్రజలు మద్దతు పలకాలని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు .తాడేపల్లిగూడెం మండలంలోని బంగారుగూడెంలో మీకోసం మీ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 36.90లక్షలతో నిర్మించిన సురక్షిత మంచినీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో వేసి మనోవేదనకు గురి చేశారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులను ఆందోళనకు గురి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి రైతు సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారన్నారు. రాజముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. .జగన్ హయాంలో రైతులు పండించిన ధాన్యం ఎక్కడ అమ్మాలో తెలియక, ఎంత ధర వస్తుందో తెలియని దుస్థితి నెలకొందని, అటువంటి పరిస్థితి నుంచి రైతుల నుంచి ధాన్యం అందిన 24 గంటల్లో సొమ్ములు రైతు ఖాతాలో జమయ్యే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన వైసిపి వెనుక ఎందుకు ఉంటున్నారో ఆలోచించుకోవాలన్నారు. సబ్ ప్లాన్ నిధులను మళ్ళించి, అంబేద్కర్ విదేశీ విద్యను రద్దుచేసి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. గతంలో ముళ్ళపూడి బాపిరాజు జడ్పీ చైర్మన్ గా గూడెం మండలంలో రూ కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిని చేశారని, కానీ తదుపరి ఎన్నికల్లో టిడిపికి ఎందుకు ఓట్లు వేయలేదని ప్రశ్నించారు. నిజాయితీ ఉన్న నాయకులను గుర్తించాలని మంచి పాలనకు అండదండగా నిలవాలని కోరారు. అవినీతి కేసుల్లో 18 నెలలు జైల్లో ఉండి వచ్చిన దోపిడీ దారుడు జగన్ ను గెలిపిస్తే, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తాడని, ప్రజలు మంచి చెడులను గుర్తించాలని వివరించారు.

**బాబ్జి పై పరోక్ష విమర్శలు**

కూటమిలో కొందరు నాయకులు కుళ్ళ రాజకీయాలు చేయటం దారుణమని, ఇటువంటి వాటిని సహించబోనని మండిపడ్డారు. కూటమిలో ఎమ్మెల్యే పై ఎవరో తప్పుడు ఫిర్యాదులు చేస్తే కనీసం పత్రిక ల్లో ఖండన కూడా ఇవ్వని వ్యక్తిని గురించి ఏమనుకోవాలన్నారు. తానేదో అక్రమాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు చేయడం తగదని, ఎమ్మెల్యేకి మర్యాద ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు. చివరికి మంత్రిని కూడా ఎమ్మెల్యే దగ్గరకు కూడా వెళ్లకుండా నియంత్రించాలనుకుంటే కుదరదని తెగేసిచెప్పారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఉన్నచోట జనసేన పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఎవరైనా కూటమి ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాకుండా ప్రారంభోత్సవాలు తదితర కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించుబోమని హెచ్చరించారు. నేను ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఎన్నికల్లో గెలవలేదని, తన స్వశక్తితో, ప్రజల అభిమానంతో గెలిచానన్నారు. ఇకనుంచైనా టిడిపి నేత తన వైఖరిని మార్చుకుని కూటమిని బలోపేతం చేయాలన్నారు. కూటమిలో సఖ్యతకు తోడ్పడాలని సూచించారు. పరిపాలనలో కులానికి, మతానికి తావు లేకుండా సమధర్మం పాటిస్తున్నామని, ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవుపలికారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృషి, పట్టుదలతో గ్రామానికి సురక్షిత మంచినీటి ట్యాంకు తీసుకురావటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్, జీవీకే మల్లికార్జునరావు, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, మట్టా రామకృష్ణ, అడపా ప్రసాదు, బుర్లా వెంకన్న, బిజెపి మండల పార్టీ ప్రెసిడెంట్ కాశి, అబ్బిన వెంకట్రావు, పసుమర్తి రామ లక్ష్మణ్, మద్దిపాటి రవితేజ, నరిసే సోమేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వరరావు, వట్టికూటి అబ్బు, వాడపల్లి సుబ్బరాజు, పసల కొండ, ముత్యాల ఆంజనేయులు, పైబోయిన వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ చేయకుండా ఆదేశించండి

## - శ్రీహరి, గిరీశ్‌ల పిటిషన్‌ల తిరస్కరణ

**అమరావతి,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

తమను అరెస్టు చేయకుండా పోలీసులను ఆదేశించాలని కోరుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాజీ సీపీఆర్ఓ శ్రీహరి, వైసీపీ సోషల్ మీడియా నేత గిరీశ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్‌లు వేసారు. శ్రీహరి, గిరీశ్‌ల పిటిషన్‌లపై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఇద్దరి అభ్యర్థనలను కోర్టు తిరస్కరించింది. అరెస్టు చేస్తారనేందుకు ఆధారాలు ఉన్నాయా అని హైకోర్టు ప్రశ్నించింది. కుప్పం కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేశామని, రద్దు చేయలేదని తెలిపింది. చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాల్సిన అవసరమేముందని ప్రశ్నించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# అనిల్ జైన్‌పై చర్య తీసుకోండి

## జలశక్తి మంత్రికి బండి లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

కేంద్ర జల్‌శక్తి మంత్రికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో ఆయన పాల్గొనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన రాజకీయ ప్రయోజనాల కోసం రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించారని చెప్పుకొచ్చారు. ఆ కార్యక్రమంలో అనిల్ జైన్ ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. భవిష్యత్తులో బ్యారేజీలకు మరింత నష్టం జరిగితే.. ఎన్డీఎస్ఏపై కాంగ్రెస్ ప్రభుత్వం నిందమోపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కమిటీ సిఫార్సులను నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్రానికి చెడ్డపేరు తెచ్చేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహించారు. అనిల్ జైన్‌పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ కుమార్ సూచించారు.

# ప్రతిఘటనా పోరాటాలకు సిద్ధం కావాల

## - సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ధర్ముల సురేష్





**జంగారెడ్డిగూడెం: ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

సిపిఐ ఎంఎల్ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుట్టాయి గూడెం మండలం గురుగమిల్లి గ్రామంలో కాకడ కన్నారావు అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు ధర్మల సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్నాయని విమర్శించారు అమెరికాతో వాణిజ్య వ్యవసాయ ఒప్పందాలు చేసుకొని దేశానికి ద్రోహం చేశారని అన్నారు తక్కువ రేటుకు రష్యా వద్ద పెట్రోలియం ఉత్పత్తుల కొంటుంటే అమెరికా బ్లాక్ మెయిల్ కి లొంగిపోయిన మోడీ ఎక్కువ రేటుకి అమెరికా దగ్గర ఆయిల్ కొనుక్కునే విధంగా ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు అదేవిధంగా కార్పోరేట్ సంస్థలకు ఆ లాభాలు చేందే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు అత్యాధునిక యంత్రాలతో అమెరికాలో నిర్వహించే వ్యవసాయం తక్కువ ఖర్చుతోనే పంటలు పండుతాయని అక్కడ ప్రభుత్వం రూపాయికి 60 పైసలు సబ్సిడీ ఇస్తుందని మన భారతదేశంలో రూపాయికి మూడు పైసలు మాత్రమే సబ్సిడీ ఉందని ఇక్కడ మానవశ్రమతో ఎక్కువ ఖర్చుతో ఆహార పంటలు ఉత్పత్తి అవుతాయని అటువంటిది మన దేశ సరుకుని అక్కడ అమ్మితే 10% టాక్స్ విధించడం అమెరికా సరుకు మనదేశంలో అమ్మితే ఎటువంటి ట్యాక్స్ లేకుండా వెసులుబాటు కల్పించడం వల్ల మన వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటుందని విమర్శించారు ఇటువంటి దానాలకు వ్యతిరేకంగా దేశభక్తియుత పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కారం రాఘవ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ పిడిఎస్యు జిల్లా నాయకులు ఈ భూషణం పి వై ఎల్ జిల్లా కన్వీనర్ తగరం బాబురావు కెచ్చెల పోతు రెడ్డి అరుణోదయ సంస్కృతిక సమైక్య నాయకులు కె ప్రతాప్ అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి తదితరులు మాట్లాడారు.

# ప్రైవేట్ హైర్డ్ బస్సుల డ్రైవర్లు, ఔట్సోర్సింగ్ మరియు డ్రైవర్లందరు ఎలాంటి భయబ్రాంతులకు గురికావలసిన అవసరం లేదు

## - జిల్లా ఎస్పీ నితిక పంత్..



**సిర్పూర్ కాగజనగర్ ఏప్రిల్ 22 (ప్రజావీక్షణం న్యూస్)**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అర్ టి సి జె ఎ సి పిలుపు నిచ్చిన సమ్మె నేపథ్యంలో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బస్సు సర్వీసులు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రవాణా సౌకర్యాలను నిరంతరంగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలను చేపడుతోంది. ఈ సందర్భంగా ప్రైవేట్ హైర్డ్ బస్సుల డ్రైవర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు తాత్కాలికంగా నియమించబడుతున్న డ్రైవర్లందరికీ జిల్లా పోలీస్ శాఖ తరఫున తెలియజేయునది ఏమనగా మీరు ఎలాంటి భయబ్రాంతులకు గురికావలసిన అవసరం లేదు. మీ భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసిందని, అవసరమైన అన్ని విధాలుగా పోలీస్ రక్షణ, సహకారం మరియు సహాయం అందించబడుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. బస్సుల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు ముఖ్య కూడళ్ల వద్ద, బస్ స్టాండ్ల వద్ద మరియు సున్నిత ప్రాంతాల్లో తగిన పోలీస్ బలగాలను మోహరించ బడింది. ఎక్కడైనా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే స్పందిం చేందుకు ప్రత్యేక పర్యవేక్షణ మరియు మొబైల్ పెట్రోలింగ్ బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నాము. అందరూ శాంతి భద్రతలను పాటిస్తూ, పరస్పర సహకారంతో తమ విధులను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేయడమైనది. అదేవిధంగా, ఎవరైనా వ్యక్తులు లేదా సంఘాలు బస్సు సర్వీసులను అడ్డుకోవడం, డ్రైవర్లు లేదా సిబ్బందిని బెదిరించడం, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడినట్లయితే, వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోబడతాయి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, పోలీస్ శాఖకు సహకరించాలని కోరడమైనది.

# నైటింగేల్ స్ఫూర్తితో పేదలకు వైద్య సేవాలందించాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

నైటింగేల్ స్ఫూర్తితో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. స్థానిక జ్యోతి ఎడ్యుకేషనల్ అండ్ నర్సింగ్ ఇన్సిట్యూట్లో నైటింగేల్ జన్మదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ఆసుపత్రుల్లో సేవలందించిన పలువురు వైద్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సేవకులను సత్కరించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే వాణి పబ్లిక్ స్కూల్లో. నిర్వహించిన క్రీడోత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో జ్యోతి ఇన్సిట్యూట్ డైరెక్టర్ దత్తు వెంకటేశ్వరరావు, వాణి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ, వర్తనపల్లి కాశి, పాలూరు వెంకటేశ్వరరావు, దువ్వ శ్రీను,పసల కొండ, పసుమర్తి రామ లక్ష్మణ్, ఆకాశపు స్వామి,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటుపడాలని ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ పిలుపునిచ్చారు. కెరమేరి మండలంలోని గోయగాం గ్రామంలో ఈనెల 29న నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ,రాష్ట్రీయ అశోక్ పూలే అంబేద్కర్ పండగ గోడ పత్రికలను బుధవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతీయులకు అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని కొనియాడారు. ఈనెల 29వ తేదీన బుధవారం సాయంత్రం గోయెగాం గ్రామంలో నిర్వహించే రాష్ట్రీయ అశోక్ పులే అంబేద్కర్ పండగ కార్యక్రమాన్ని ప్రజలంతా కలిసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నగ్రారే తారు, ఉపాధ్యక్షుడు టీ దత్తు, ప్రధాన కార్యదర్శి ఎం శంకర్, కోశాధికారి టి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహనను పెంచుకోవాలి

## - తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహనను పెంచుకోవాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) సూచించారు. స్థానిక వాణి పబ్లిక్ స్కూల్ 35వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలపై దృష్టిసారించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాల్లో రాణించాలంటే నిత్య అన్వేషిగా రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలని చెప్పారు. విద్యార్థులు పాఠశాలలోని వనరులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వివరించారు. ముందుగా విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం స్కూల్ అధినేత కృష్ణ, డైరెక్టర్ వాణి వలవల మల్లిఖార్జునరావుని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, పద్మనాభుని మురళి, సబ్మిీసు కృష్ణ మోహన్, దాసరి అప్పన్న, కాకర్ల సుభద్ర, అంబటి వాసు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధరిత్రి దినోత్సవం...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భూమిపై జీవరాశుల మనుగడ సజావుగా ఉంటుందని లేదంటే భూమిపై కాలుష్యం పెరిగిపోయి చాలా నష్టం జరుగుతుందని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి. లక్ష్మీనరసింహం ధరిత్రి దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్ధన్,అధ్యాపకులు డా. ఇ. శారద,కృష్ణవేణి,రోజ్ మేరి,బి వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో చలివేంద్రం..

**సిర్పూర్ కాగజనగర్ ఏప్రిల్ 22 (ప్రజావీ క్షణంన్యూస్)**

కాగజనగర్ పట్టణం కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ పరీక్షలకు హాజరవుతున్న డిగ్రీ విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీటి వసతి కల్పించడానికి కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అధ్యాపకుల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కే. శ్రీదేవి తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో చలివేంద్రాన్ని చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అద్యాపకులు కిషోర్ కుమార్ ప్రారంభించడం జరిగింది. విద్యార్థులు వివిధ ప్రాంతాలనుండి పరీక్షలకు హాజరవుతున్నందున విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లక్ష్మీనరసింహం అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్ధన్, అధ్యాపకులు డాక్టర్ ఇ. శారద, కృష్ణవేణి రోజ్ మేరీ,బి.వెంకటేశం మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నరేందర్ రెడ్డి, కుమారస్వామి సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# గొర్రెల శ్రీధర్ కు వెల్లువెత్తిన అభినందనలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇటీవల నియమితులైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ను బుధవారం పలువురు నాయకులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంధం సతీష్, కె.పెంటపాడు గ్రామ మాజీ సర్పంచ్ పీతల సత్యనారాయణ, తెదేపా నాయకులు, కస్పా పెంటపాడు గ్రామ శ్రీశ్రీశ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ పంతం శేఖర్, జనసేన పార్టీ నాయకులు నరాలశెట్టి సంతోష్ తదితరులు గొర్రెలశ్రీధర్ ను పట్టుకుండువాతో సత్కరించి, శ్రీశ్రీశ్రీ పెంట్లమ్మ తల్లి అమ్మవారి చిత్రపటాన్ని, శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. లితాడేపల్లిగూడెం పట్టణంలోని ఏలూరు రోడ్డు రామసాయి రాఘవేంద్ర టాకీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు గొర్రెల శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛం, శాలువాతో శ్రీధర్ ను ఘనంగా సత్కరించారు.






## గాయపడిన సర్పంచ్ ఉదయ్‌ను పరామర్శించిన శ్రీమతి తెల్లం రాజ్యలక్ష్మి

**వేలేరుపాడు:ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం)**

వేలేరుపాడు మండలం తట్కురిగొమ్ము గ్రామ సర్పంచ్ ఉదయ్ కి కుడిచేతికి గాయం కావడంతో, పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఉదయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆమె, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఉదయ్ కుటుంబ సభ్యులతో రాజ్యలక్ష్మి ప్రత్యేకంగా మాట్లాడారు. గాయం పట్ల ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్యం అందేలా చూస్తామని వారికి భరోసా కల్పించారు. ఏ అవసరమున్నా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పరామర్శ అనంతరం ఆమె స్థానిక ప్రజలతో ముచ్చటించారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మా కుటుంబం నిరంతరం కృషి చేస్తుంది."అంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి సర్పంచ్ ఉదయ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ తమ మద్దతును ప్రకటించారు.



## నాదెండ్ల మృతికి సిఎం, డిప్యూటీ సిఎం సంతాపం

### - మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించిన బాబు

**అమరావతి,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. నాదెండ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భవవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు.. భాస్కరరావు కుటుంబసభ్యులకు సీఎం, మంత్రి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నాదెండ్ల భాస్కర రావు మృతిపై సంతాపం తెలిపారు. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన చెందారు. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదని చెప్పుకొచ్చారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలందించారని గుర్తుచేశారు.

# ఉపాధ్యాయులకు షీ టీమ్స్ పై అవగాహన సదస్సు..

### - విద్యార్థుల భద్రతలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం: ఎస్.ఐ. హైమ..






**మంచిర్యాల జిల్లా ఏప్రిల్ 22 (ప్రజా వీక్షణం న్యూస్)**

మంచిర్యాల జిల్లా విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ లో షి టీమ్స్ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నేడు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ నందు జనగణన శిక్షణ లో ఉన్న ఉపాధ్యాయులకు మంచిర్యాల జిల్లా షి టీమ్ ఆధ్వర్యం లో "షీ టీమ్స్ పైన అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో షి టీమ్ ఎస్.ఐ. హైమ మాట్లాడుతూ, విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి, వారికి ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని, వేధింపులకు గురయ్యేవారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వేధింపులకు గురయ్యే మహిళలు మరియు బాలికలకు షీ టీమ్స్ ఏ విధంగా అండగా ఉంటాయని సూచించారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. సోషల్ మీడియా వినియోగం, ఆన్‌లైన్ వేధింపులు మరియు సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులను ఎలా రక్షించాలో వివరించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినపుడు బాధితులు వెంటనే గోల్డెన్ అవర్ లోపు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.బాలల హక్కులు మరియు పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు కనీస అవగాహన ఉండాలని, విద్యార్థినులు, మహిళల భద్రత కోసం టి - సేఫ్ యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి వివరించారు.పని ప్రదేశాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఎవరైనా మహిళలను వేధింపులకు గురిచేస్తే వెంటనే డయల్ 100 లేదా 112, రామగుండం షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 కి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చార్జి ఆఫీసర్ సంపత్ కుమార్ , జనగణన శిక్షకులు హరిప్రసాద్,మధుబాబు గారు, మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ.హైమ, కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్ శ్రీలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్, హరీష్‌లకు ఊరట

### - జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను నిలిపివేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ధర్మాసనం నిలిపివేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ చట్టబద్ధమేనని న్యాయస్థానం తెలిపింది. అయితే రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పిటిషనర్లు కేసీఆర్, హరీశ్ రావుతో పాటు స్మిత సబర్వాల్, ఎస్కే జోషికి ఊరట లభించినట్లైంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందంటూ రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చిలో జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. అయితే ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు, స్మిత సబర్వాల్, ఎస్కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఈ పిటిషన్లపై ఏప్రిల్ 8న వాదనలు ముగియగా తీర్పును హైకోర్టు ఈరోజుకు(ఏప్రిల్ 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 6ను సమర్థించిన హైకోర్టు.. జీవో నంబర్ 6ను ఆధారంగా ఏర్పాటైన కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చ జరగకుండానే మీడియా ముందుకు తీసుకురావడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పుతో కేసీఆర్‌కు ఊరట లభించిందని మాజీ సీఎం అడ్వకేట్ గండ్రమోహన్ రావు తెలిపారు. హైకోర్టు తీర్పుతో కమిషన్ రిపోర్టును చెత్తలో పడేయవచ్చన్నారు. సెక్షన్ 8 కింద విచారణ జరగలేదని చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించిందని తెలిపారు. అయితే కమిషన్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుని సీబీఐ దర్యాప్తు చేయరాదని న్యాయస్థానం చెప్పిందని కేసీఆర్ అడ్వకేట్ గండ్రమోహన్ రావు వెల్లడించారు.

## ఆర్టీసీ సమ్మెకు బిఆర్‌ఎస్ సంఘీభావం

### - ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని ప్రభుత్వం

**హైదారబాద్,ఏప్రిల్22(ప్రజా వీక్షణం)**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావం తెలిపుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత కేసీఆర్ ప్రభుత్వంలోనే కేబినెట్ ఆమోదం తెలిపి, జీవో, గెజిట్ ఇచ్చామన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందే అమలు చేయమని ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారన్నారు.రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడం వల్లే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రూ.3000 కోట్లు ప్రభుత్వం బకాయిలు పడింది.

# కులాల మధ్య చిచ్చుతో రాజకీయ పబ్బం

### - వైసిపి తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమండ్రి,ఏప్రిల్22 (ప్రజా వీక్షణం)**

రాష్ట్రంలో కులాల మధ్య విభేదాలు సృష్టించి.. రాజకీయ పబ్బం గడుపుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. 'కులాల మధ్య చిచ్చు పెడుతుంటే మేము చూస్తూ ఊరుకోం.. రాజకీయంగా పతనం కావడంతోనే జగన్ ఇలాంటి అరాచకాలకు తెరలేపారు' అని ఆయన విమర్శించారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్రంగా ఖండించారు. కాపు సామాజిక వర్గాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదని, తన వ్యాఖ్యలను బ్లూ మీడియా ఉద్దేశపూర్వకంగా వక్రీకరించిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే సాక్షి పత్రికై బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. 'రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేస్తున్నాం. అంబటి అయినా గింబటి అయినా ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు. నా వ్యాఖ్యలను సాక్షి పత్రిక వక్రీకరించింది. జగన్ ఒక 'సూసైడ్ స్క్వాడ్'ను తయారు చేశారు. విచ్ఛిన్న శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా మారింది. దేవాలయాలు, వ్యక్తుల పైనా దాడులు చేయిస్తున్నారు. జక్కంపూడి రాజా లాంటి వాళ్ళను పిచ్చి ఆసుపత్రిలో చేర్చాలి. మాజీ ఎంపీ మార్గాని భరత్ రాజమండ్రి కంబాల చెరువు, దేవిచౌక్ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కంపుకొట్టించారు. కుర్రాళ్లు వాస్తవాలు తెలుసుకొని రాష్ట్ర భవిష్యత్తు గురించి మాట్లాడితే బాగుంటుంది. కూటమి ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తున్నారు. సిగ్గులేకుండా ఇసుక గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా.' అని అన్నారు.

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

### - దాదాపు వేయికోట్ల విలు వుంటుందని ఇసి వెల్లడి


**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22(ప్రజా వీక్షణం)**

ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ డేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది.



## దిల్షాన్ మదుశంక ఐపీఎల్ అరంగేట్రం

సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతూ దిల్షాన్ మదుశంక మంగళవారం (ఏప్రిల్ 21న) ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతను తన దేశం శ్రీలంకకు చెందిన పథుమ్ నిస్సంకను అవుట్ చేయడం ద్వారా తన మొదటి ×ఐపీఎల్ వికెట్‌ను సాధించాడు. మదుశంక 4 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. 2023లో భారత్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వికెట్లు కూడా ఉన్నాయి.దిల్షాన్ మదుశంకను సన్‌రైజర్స్ హైదరాబాద్ నేరుగా వేలంలో కొనుగోలు చేయలేదు. కానీ అతను రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చాడు. విదేశీ ఆటగాడు బ్రైడన్ కార్స్ స్థానంలో రూ. 75 లక్షల మొత్తంతో మదుశంక సన్‌రైజర్స్ లో చేరాడు. అంతకుముందు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కారణంగా ముంబై ఇండియన్స్ గతంలో కొనుగోలు చేసింది. 2024లో ముంబై మదుశంకను రూ. 4.60 కోట్లకు కొనుగోలు చేసింది. గాయం కారణంగా మదుశంక ఆ ఏడాది ఐపీఎల్ అరంగేట్రం చేయకుండానే తప్పుకున్నాడు. దిల్షాన్ మదుశంక ( 2000 జనవరి 18న శ్రీలంకలోని హంబన్‌తోట నగరంలో జన్మించాడు. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మదుశంక శ్రీలంక జట్టు తరపున 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మదుశంక 2022లో తన మొదటి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ సైతం ఆడాడు. 2023 జనవరి 10న వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించింది. అతని మొదటి మ్యాచ్ టీమ్ ఇండియాతో జరిగింది. ఇందులో ఒక వికెట్ తీశాడు. అయితే ఇప్పటి వరకు మదుశంక అత్యుత్తమ స్పెల్ భారత్‌పైనే నమోదైంది. లంక పేసర్ దిల్షాన్ మదుశంక 28 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అతని ఈ స్పెల్ భారత్‌తోనే టీమిండియాపై జరిగింది. 2023 నవంబర్ 2న వాంఖడేలో జరిగిన ఈ మ్యాచ్‌లో లంక పేసర్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ తో పాటు శ్రేయస్ అయ్యర్ వంటి దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఈ ఐదుగురు మ్యాచ్ విన్నర్లు కావడంతో మదుశంకతో మంచి గుర్తింపు లభించింది. మదుశంక తన కెరీర్‌లో లంక తరపున 1 టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 50 వికెట్లు, టీ20ల్లో 20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ కాకుండా మదుశంక పాకిస్థాన్ సూపర్ లీగ్ ), ఇంటర్నేషనల్ లీగ్ టీ20, లంక ప్రీమియర్ లీగ్‌లలో ఆడాడు. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లాడిన మదుశంక 47 వికెట్లు తీశాడు. లిస్ట్ ఏ లోని 50 మ్యాచ్‌ల్లో అతని ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. లీగ్, అంతర్జాతీయ మ్యాచ్‌లు కలిపి అతను మొత్తం 64 టీ20 మ్యాచ్‌లాడగా 62 వికెట్లు తీశాడు. ఏప్రిల్ 21న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతడు మొదట ప్లేయింగ్ 11లో లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదట బ్యాటింగ్ కు దిగి నిర్ణీత ఓవర్లల్లో 242 పరుగుల భారీ స్కోరు చేసింది. బౌలింగ్ సమయంలో ట్రావిస్ హెడ్ స్థానంలో దిల్షాన్ మదుశంకను ఇంపాక్ట్ ప్లేయర్‌గా సన్‌రైజర్స్ బరిలోకి దించింది.



## ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలి
## టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్

పాట్ కమిన్స్ వచ్చినా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్‌కు టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సంజయ్ బంగర్ సూచించారు. ఇషాన్ సారథ్యంలో జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తుందని, ఆ మూమెంటమ్‌ను దెబ్బతీయవద్దని కోరారు. వెన్ను గాయంతో పాట్ కమిన్స్ ఐపీఎల్ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న కమిన్స్.. జట్టుతో కలిసాడు. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్ వేదికగా జరిగే తమ తదుపరి మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. కమిన్స్ రాకతో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ మార్పు జరుగుతుందా? లేదా? అనే సస్పెన్స్ నెలకొంది. ఈ వ్యవహారంపై జియో హాట్‌స్టార్ షోలో హర్భజన్ సింగ్, టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ మాట్లాడారు. ఈ ఇద్దరూ ఇషన్ కిషన్‌నే సారథిగా కొనసాగించాలని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. 'పాట్ కమిన్స్ తిరిగి వచ్చినా సరే.. ఇషాన్ కిషనే సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా కొనసాగించాలి. ఈ నిర్ణయం చర్చనీయాంశం కావచ్చు. కానీ జట్టు ఒక యువ నాయకుడికి మద్దతు ఇచ్చినప్పుడు.. అతనితోనే ముందుకు సాగాలి.బౌలర్లు, ఇతర ఆటగాళ్లు ఇషాన్ కిషన్‌తో మంచి సమన్వయాన్ని పెంచుకున్నాడు. ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా కొనసాగించడం వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రయోజనం చేకూరుతుంది.'అని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు.కెప్టెన్ ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడని, కమిన్స్ రాకతో అతన్ని పక్కనపెడితే టీమ్ మూమెంటమ్ దెబ్బతింటుందని సంజయ్ బంగర్ హెచ్చరించాడు. 'సారథిగా ఇషాన్ కిషన్ తన బౌలర్లను సమర్థవంతంగా ఉపయోగించకుంటున్నాడు. ఏ బ్యాటర్ మీద ఏ బౌలర్‌ను ఉపయోగించాలనే విషయంలో అతనికి స్పష్టమైన అవగాహన ఉంది. ఇది అతను ఆటను ఎంత బాగా నియంత్రిస్తున్నాడో చెప్పడానికి ఒక నిదర్శనం.తీవ్ర ఒత్తిడిలో కూడా ఇషాన్ కిషన్ ఎలాంటి గందరగోళానికి గురికాకుండా.. తొందరపడకుండా మైదానంలో సరైన నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్పిన్నర్లను ఉపయోగించిన తీరు అద్భుతం. పాట్ కమిన్స్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకున్నాడు. అతను ఏ మేరకు రాణిస్తాడో చెప్పలేం. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ కూడా ఇషాన్ కిషన్‌నే కొనసాగించాలనే యోచనలో ఉండవచ్చు.'అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. మెజార్టీ అభిమానులు కూడా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని కోరుకుంటున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు మీద ఉంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది.

## సోదరుడితో విభేదాలపై కృనాల్ రియాక్షన్

ఐపీఎల్?లో పాండ్య బ్రదర్స్ (కృనాల్- హార్దిక్) సందడి అంతా ఇంతా కాదు. ఈ సోదరులు ఇద్దరు తమ ప్రదర్శనతో ఈ లీగ్?లో ఉత్తమ ప్లేయర్లుగా ఎదిగారు. కెరీర్ తొలినాళ్లలో ఈ ఇద్దరూ ముంబయి ఇండియన్స్?కే ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత ఒక్కరు ఒక్కో టీమ్?కు ఆడుతున్నారు. అయితే ప్రత్యర్థులుగా బరిలోకి దిగినప్పటికీ పాండ్య బ్రదర్స్ స్పోర్ట్స్ స్పిరిట్ మెచ్చుకునేలా ఉంటుంది. మైదానం బయట కూడా వీళ్లద్దరూ ఇంకా ప్రేమగా ఉండేవారు. అయితే ఈ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు ఇటీవల ప్రచారం సాగుతోంది. మరోవైపు, కొంతకాలంగా ఈ ఇద్దరూ మునుపటిలా క్లోజ్?గా కూడా ఉండడం లేదు. కొన్ని నెలలుగా ఒకే ఫ్రేమ్?లో పాండ్య బ్రదర్స్ అసలు కనిపించింది లేదు. కనీసం సోషల్ మీడియాలోనైనా ఒకరినొకరు పలకరించుకున్నదీ లేదు. అయితే రీసెంట్?గా ముంబయి ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో కృనాల్ ఆర్సీబీకి, హార్దిక్ ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు ఎదురుపడ్డప్పుడు మాట్లాడు కుంటారేమో అని అభిమానులు ఎదురు చూశారు. కెమెరాలు కూడా వీళ్లిద్దర్నీ ఫోకస్ చేశాయి. కానీ మ్యాచ్ సందర్భంగా ఎదురుప డినప్పటికీ పాండ్య బ్రదర్ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. దీంతో అన్నదమ్ముళ్ల మధ్య విభేదాలు నిజమేనని అంతా అనుకుంటున్నారు! సరిగ్గా వినట్లు ఉన్నావు.వ్యాఖ్యానించాడు. దీనికి "అంతా బాగానే ఉంది" అని కృనాల్ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అన్మదమ్ముళ్ల మధ్య గొడవలు అన్న ప్రచారానికి ఫుల్? స్టాప్ పడినట్లే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.







## అభిషేక్ చిరస్మరణీయ ఇన్నింగ్స్

ఐపీఎల్ 2026లో భాగంగా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అభిషేక్ శర్మ అదరగొట్టాడు. ఢిల్లీ బౌలర్లను ఊచకోత కోస్తూ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌ను ఆడాడు. 47 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 68 బంతుల్లో 135 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలోనే పలు రికార్డులను అందుకున్నాడు. 50 బంతుల్లోపు రెండు ఐపీఎల్ సెంచరీలను సాధించిన తొలి భారత క్రికెటర్‌గా అభిషేక్ శర్మ రికార్డు సృష్టించాడు. అభిషేక్ 2025 ఐపీఎల్‌లో పంజాబ్‌పై 40 బంతుల్లోనే శతకాన్ని సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ ప్లేయర్‌గా విరాట్ కోహ్లీతో కలిసి సంయుక్తంగా నిలిచాడు. ఈ క్రమంలో అతడు రోహిత్ శర్మను అధిగమించాడు. టీ20ల్లో ఇప్పటి వరకు అభిషేక్ శర్మ 9 సెంచరీలు చేశాడు. ఇందులో ఐపీఎల్‌లో రెండు, టీమిండియా తరుపున రెండు సెంచరీలు ఉండగా.. మిగిలినవి దేశవాళీ టీ20 క్రికెట్‌లో చేశాడు. ఇక టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ శర్మ చోటు సంపాదించుకున్నాడు. ఈ జాబితాలో నాలుగో స్థానంలో అభిషేక్ శర్మ ఉండగా.. 22 సెంచరీలతో ఈ జాబితాలో క్రిస్‌గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఓ టీ20 ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లను అభిషేక్ శర్మ 5 సార్లు నమోదు చేశాడు. ఈ జాబితాలో క్రిస్‌గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. 18 సార్లు అతడు ఈ ఘనతను సాధించాడు. శ్రేయస్ అయ్యర్, ఎవిన్ లూయిస్‌లు చెరో నాలుగు సార్లు ఈ ఘనతను నమోదు చేశారు. అభిషేక్ శర్మ చేసిన స్కోరు ఐపీఎల్‌లో ఐదో వ్యక్తిగత అత్యధిక స్కోరుగా నిలిచింది. 175 పరుగులతో క్రిస్‌గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా 158 పరుగులతో బ్రెండన్ మెక్‌కల్లమ్ రెండో స్థానంలో నిలిచాడు.



## ధోనీ రాకతో సీఎస్‌కే దశ మారుతుందా?

ఐపీఎల్ 2026 సీజన్ మొదలై అప్పుడే చెన్నై సూపర్ కింగ్స్ 6 మ్యాచ్‌లు ఆడేసింది. కానీ కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్న ఆ ఒక్క రూపం మాత్రం ఇంకా మైదానంలో కనిపించలేదు. తనే.. మన తలా ఎంఎస్ ధోనీ. అయితే, ముంబై ఇండియన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు ధోనీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. ధోనీ రీఎంట్రీ పై క్లారిటీ వచ్చేసింది. సాధారణంగా అయితే ఎంఎస్ ధోనీ నెట్స్‌లో వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం చాలా అరుదు. ఆయన ఎక్కువగా బ్యాటింగ్ లేదా సరదాగా బౌలింగ్ చేస్తూ కనిపిస్తారు. కానీ, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు ధోనీ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి ప్రాక్టీస్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముంబై మాజీ ప్లేయర్ ఆదిత్య తారే దీని మీద స్పందిస్తూ.. "నేను ధోనీని నెట్స్‌లో కీపింగ్ చేయడం ఎప్పుడూ చూడలేదు. ఇది నిజంగా షాకింగ్. బహుశా ఆయన తన మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పరీక్షించుకుంటున్నట్లు ఉన్నారు." అని పేర్కొన్నారు. ఇది సీఎస్‌కే శిబిరంలో గుడ్ సిగ్నల్స్ పంపుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ కాఫ్ ఇంజూరీ (పిక్క గాయం) బారిన పడ్డారు. దీనివల్ల సీజన్ లో మొదటి 6 మ్యాచ్‌లకు ఆయన దూరమయ్యారు. ధోనీ లేకపోవడం వల్ల చెన్నై జట్టు 6 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, నాలుగింటిలో ఓడిపోయింది. జట్టులో గేమ్ అవేర్‌నెస్ లోపించిందని, క్లిష్ట సమయాల్లో ధోనీ వంటి సీనియర్ అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు ఆయన ప్రాక్టీస్ మొదలుపెట్టడంతో, ఏప్రిల్ 23న ముంబైతో జరిగే మ్యాచ్‌లో ఆయన బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. గడిచిన రెండు సీజన్లలో ధోనీ లోయర్ ఆర్డర్ (నంబర్ 7 లేదా 8)లో వచ్చి మెరుపులు మెరిపించారు. 2024 ఐపీఎల్‌లో 161 పరుగులు చేసిన ఆయన, 2025 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 196 పరుగులు సాధించారు. స్ట్రైక్ రేట్ విషయంలో యువకుల కంటే బెటర్ గా ఉండటం ఆయన ప్రత్యేకత. ఈ ఏడాది కూడా అదే దూకుడును కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్‌పై ధోనీకి మంచి రికార్డు ఉండటం ప్లస్ పాయింట్.ఐపీఎల్‌లో ముంబై, చెన్నై మ్యాచ్ అంటేనే ఒక ఎల్ క్లాసికో. ఇరు జట్లు చెరో ఐదుసార్లు టైటిల్ గెలిచాయి. ప్రస్తుత పాయింట్ల పట్టికలో చెన్నై వెనుకబడి ఉన్న తరుణంలో, ధోనీ రాక జట్టులో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో ధోనీ సలహాలు జట్టుకు కొండంత బలాన్ని ఇస్తాయి. రేపటి మ్యాచ్‌లో ధోనీ టాస్ సమయానికి జట్టులో ఉంటారా లేదా అన్నదే ఇప్పుడు బిలియన్ డాలర్ల ప్రశ్న.

## సిటాడెల్-2 సీజన్‌లో ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 6 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది.ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన క్రూరమైన 'మాంటికోర్' నెట్‌వర్క్ నుంచి ప్రపంచాన్ని రక్షించే భారీ మిషన్‌లో తలపడబోతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు జాక్ రేనర్, మ్యాట్ బెర్రీ వంటి వారు కొత్తగా ఈ సీజన్‌లో భాగం కాగా, రూసో బ్రదర్స్ నిర్మాణ విలువలు ఈ సిరీస్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం రాజమౌళి ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్‌లో ప్రియాంక చోప్రా బిజీగా ఉన్నప్పటికీ, ఆమె తన గ్లోబల్ ప్రాజెక్ట్ 'సిటాడెల్'తో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమైంది.

## పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.






## చిరుతో బాబీ సినిమా నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.





## సల్మాన్, వంశీపైడిపల్ల మూవీకి క్లాప్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్‌వి63 ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంటట్టంల్ల÷నర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.

## కొత్త గృహంలోకి ప్రవేశించనున్న బన్నీ జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది.




Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com